సాక్షి చిత్తూరు

గురువారం । 18 । మే । 2023



కౌండిన్యలో గజ గణన ఆరంభం

జిల్లాలోని కౌండిన్య అభయారణ్యంలో ఏను గుల లెక్కింపు ప్రక్రియ బుధవారం ఉదయం ఆరంభమైంది. -8లో



పేద రైతులకు కాణిపాకం కోడె గిత్తలు

కాణిపాకం గోశాల నుంచి పేద రైతులకు ఉచితంగా కోడె గిత్తలను ఆలయ అధికారులు పంపిణీ చేశారు. -8లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	39	27
తిరుపతి	41	27
తిరుమల	36	23
గూడూరు	43	29
నగరి	42	28

న్యూస్‌రీల్

హజ్ యాత్రకు ప్రభుత్వ సాయంపై హర్షం



వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సుహేబ్

పెద్దపంజాణి: హజ్ యాత్రకు వెళ్లే వారికి మేలుచేసేలా సీఎం జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంపై వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సుహేబ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పెద్దపంజాణిలో విలేకరులతో మాట్లాడారు. గన్నవరం విమానాశ్రయం నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరిపై రూ.80 వేలు అదనపు భారం పడుతుందన్నారు. దీనిపై స్పందించిన సీఎం జగన్ అదనపు భారం ప్రభుత్వం భరించేలా ఉత్తర్వులు జారీ చేసి ముస్లిం పక్షపాతిగా మరోసారి రుజువు చేసుకున్నారని కొనియాడారు. హజ్ యాత్రికుల టూర్ ప్యాకేజీ కేంద్ర హజ్ కమిటీ నిర్ణయిస్తుందని రాష్ట్ర హజ్ కమిటీకి, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఉండదని వివరించారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు రాజకీయం చేయడం సరి కాదని హితవు పలికారు.

జిల్లాకు చేరిన ట్రాన్స్‌ఫార్మర్లు

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా కేంద్రంలోని స్టోర్స్‌కు బుధవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు వచ్చినట్లు ట్రాన్స్‌కో నిర్మాణ విభాగం ఈఈ దామోదర్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో వినియోగించే 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 11 కేవీ క్రాస్‌హారమ్స్ 175, ఎర్త్‌పైప్స్ 400 వచ్చాయని తెలిపారు. వ్యవసాయ సర్వీసులకు కావాల్సిన పరికరాల్లో కొరత లేదన్నారు.

అవకతవకలపై నివేదిక ఇవ్వండి

చిత్తూరు కార్పొరేషన్: చిత్తూరులోని ట్రాన్స్‌కో ఎస్పీఎం (ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రం)లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వస్తుండడంతో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఎస్ఈ కృష్ణారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ట్రాన్స్‌ఫార్మర్ ఈఈ మహేశ్వరరెడ్డిని విచారణ అధికారిగా నియమించారు. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుకు డబ్బులు అడగటం, కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌కు అనధికారికంగా డబ్బులు వసూలు చేయడం వంటి అంశాలను ఆయన పరిశీలించి నివేదికను ఇవ్వాలని సూచించారు.


21న టీడీపీ జిల్లా మహానాడు

చిత్తూరు అర్బన్: నగరంలో ఈ నెల 21న తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఉదయం 10 గంటలకు చిత్తూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగే మహానాడుకు పార్టీ నేతలు, కార్యకర్తలు అందరూ హాజరుకావాలని కోరారు.

విదేశీ విద్యాదీవెనకు దరఖాస్తు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు జగనన్న విదేశీ విద్యాదీవెన పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సంక్షేమ శాఖ నోడల్ అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 2023–24 విద్యాసంవత్సరానికి గాను ప్రపంచంలోని 50 విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదివేందుకు జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు. ఇతర వివరాలు వెబ్‌సైట్ www.jnanabhumi.ap.gov.in లో పరిశీలించి జూన్ 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె వెల్లడించారు.

మొబైల్ యాప్‌పై శిక్షణ



మొబైల్ శిక్షణ వాహనాన్ని ప్రారంభిస్తున్న డీఈవో విజయేంద్రరావు, అజయ్‌కుమార్

పుంగనూరు: వేసవి కాలంలో జిల్లాలోని 54 ప్రభుత్వ పాఠశాలల్లో 2500 మంది విద్యార్థులకు మొబైల్ యాప్‌పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు డీఈవో విజయేంద్రరావు తెలిపారు. ఆయన ఈ శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక కొత్తయిండ్లు హైస్కూల్లో బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇందుకోసం 15 మంది నిపుణులను ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ వ్యాన్ల ద్వారా విద్యార్థులకు కృత్యాధార కార్యక్రమాలు వివరిస్తామన్నారు. ఈ విషయంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు కలసి విద్యార్థులకు అవగాహన కల్పించి, యాప్ ద్వారా విద్యార్థులు అన్ని విషయాలను సమగ్రంగా తెలుసుకునేలా వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో కృష్ణప్ప, ఎస్ఎస్‌వై కో–ఆర్డినేటర్ అజయ్‌కుమార్, సమగ్రశిక్షా అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ వెంకట్రమణారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రమణ, ఎంఈవో చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊరంతా తిరిగి..జలధికి చేరి

- అట్టహాసం.. గంగమ్మ నిమజ్జనోత్సవం
- రెండురోజు క్యూకట్టిన భక్తులు
- అబ్బురపరిచిన విన్యాసాలు
- అర్ధరాత్రి వరకు సాగిన ఊరేగింపు



భక్తుల పూజలందుకుంటున్న నడివీధి గంగమ్మ



అశేష జన సందోహం మధ్య జలధికి బయల్దేరిన అమ్మవారు

నడివీధిలో లక్షలాది మందికి దర్శనమిచ్చిన గంగమ్మ రెండో రోజు సాయంత్రం నిమజ్జనానికి బయల్దేరింది. అశేష భక్త జనసందోహం మధ్య మంగళవాయిద్యాలు, దప్పులు మోగుతుండగా అమ్మవారి ఊరేగింపు మొదలైంది. ఒళ్లు గగుర్పొడిచే భక్తుల విన్యాసాలను తిలకిస్తూ, అంబలి నైవేద్యాలు స్వీకరిస్తూ, కర్పూర హారతులందుకుంటూ భక్తులకు ఆశీసులందిస్తూ ముందుకు కదిలింది. సాయంత్రం మొదలైన ఈ ఊరేగింపు అర్ధరాత్రి వరకు సాగింది. చెరువులో అమ్మవారి నిమజ్జనంతో జాతర ముగిసింది.

చిత్తూరు రూరల్: జిల్లా కేంద్రంలో నడివీధి గంగమ్మ నిమజ్జనోత్సవం బుధవారం కోలాహలంగా సాగింది. రెండో రోజు గంగమ్మ భక్తులచే విశేష పూజలందుకున్నారు. నగరంలోని నడివీధి గంగమ్మ జాతర రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం అమ్మవారిని నడివీధిలో కొలువుదీర్చి రెండో రోజు అంటే బుధవారం నిమజ్జనానికి తరలించడం ఆనవాయితీ. ఈ క్రమంలో వంశపారంపర్య ధర్మకర్త సీకే బాబు కుటుంబీకులు పొన్నియమ్మ(గ్రామదేవత)కు విశేష పూజలు చేశారు. సారె సమర్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయం నుంచి ఊరేగింపుగా నడివీధికి బయలుదేరారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నయండి, దప్పు వాయిద్యాలు నడుమ సారె, గజమాలను సమర్పించారు. కొందరు యువకులు దప్పు దరువుకు ఉత్సాహంగా చిందులేశారు. ధర్మకర్త అమ్మవారికి గజమాల సమర్పించి సారె సమర్పణ కార్యక్రమాలను పూర్తి చేయడంతో ఊరేగింపు ప్రారంభమైంది. హైరోడ్డు మీదుగా ఊరేగుతూ వస్తున్న అమ్మవారికి భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు, మంగళహారతులు పట్టి తరించారు. అర్ధరాత్రి వరకు కోలాహలంగా సాగిన ఊరేగింపు అర్ధరాత్రికి కట్టమంచి చెరువు చేరుకుంది. అక్కడ అమ్మవారిని నిమజ్జనం చేయడంతో జాతర ఘట్టం ముగిసింది. తర్వాత నడివీధిలోని అఖండ దీపాన్ని కొండెక్కించారు.

కొంగారెడ్డిపల్లిలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అమ్మవారి జలధి కార్యక్రమాలు ముగిశాయి. సంతపేటలో మేళతాళాలు, కోలాటలు, డప్పు వాయిద్యాలు, ఓంశక్తి విన్యాసాలతో అమ్మవారి ఊరేగింపు సాగింది. జలధితో జాతర మహోత్సవాన్ని ముగించారు. గిరింపేటలో గంగమ్మ ఊరేగింపును భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆకాశంలో విద్యుత్ వెలుగులు నింపేలా బాణసంచా కాల్చుతూ సందడిగా సాగింది. దొడ్డిపల్లి, మురకంబట్టు, ఓబనపల్లి తదితర ప్రాంతాల్లో సైతం అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలు నేత్రపర్వంగా సాగాయి. డప్పు దరువుకు చిత్తూరు వాడవాడలా దద్దరిల్లింది.

అబ్బురపరిచిన ఓంశక్తి భక్తుల విన్యాసాలు

నగరంలోని అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సాయంత్రం ఓంశక్తి భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు శ్రీకారం చుట్టారు. తొలుత స్వామివారికి విశేష పూజలు చేశారు. ఈ తర్వాత ఉపవాసదీక్షలో ఉన్న భక్తులు నోటికి శూలా లను గుచ్చుకుని నగర వీధుల్లో ప్రదర్శనగా వచ్చారు. మరికొందరు వీపుకు కొక్కీలు గుచ్చుకుని వాహనాలను లాగుతూ, లారీల్లో వేలాడుతూ, ఇంకొందరు శరీరమంతా నిమ్మకాయలు గుచ్చుకుని భక్తిని ప్రద ర్శించారు. వీరంతా చర్చివీధిలో బారులు తీరారు. వీపుకు గుచ్చుకున్న కొక్కీలతో అమ్మవారి ప్రతిమతో కూడిన రథాన్ని లాగేతై ఓంశక్తి భక్తులు చేసిన విన్యాసాలు ఒళ్లు గగుర్పొడిచేలా సాగాయి. ఇలా చర్చివీధి నుంచి ర్యాలీగా హైరోడ్డుకు చేరుకుని అమ్మవారికి ఓ భక్తుడు లారీలో వీపుకు గుచ్చుకున్న కొక్కీలతో వేలాడుతూ క్రేన్ సాయంతో గంగమ్మకు గజమాల సమర్పించి తన భక్తిని చాటుకున్నాడు. ఓంశక్తి విన్యాసాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో చర్చివీధి కిక్కిరిసిపోయింది.

పోలీసుల నిఘాతో ప్రశాంతం

జాతరలో పోలీసు శాఖ నిఘా వ్యవస్థను పటిష్టం చేసింది. దీంతో జాతర ఘట్టం అర్ధరాత్రికి ముగిసింది. ఈ సారి పోలీసులు భారీ బందోబస్తు చేశారు. అడుగడుగునా సిబ్బందితో ప్రత్యేక నిఘాపెట్టారు. ఎక్కడ కానీ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మూడురోజులపాటు పోలీసులు కంటిమీద కునుకు లేకుండా పకడ్బందీగా విధులు నిర్వహించారు. దీంతో గంగజాతర వేడుక ప్రశాంతంగా పూర్తయింది.





గంగమ్మజాతరలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న సీకే బాబు



ఓంశక్తి భక్తుల విన్యాసాలను ప్రారంభిస్తున్న సంఘ సభ్యులు



పూర్ణకుంభంతో ఓంశక్తి భక్తులు



కేరళనాట్యంలో కళాకారుడు

విద్యుత్ సబ్‌స్టేషన్ల ఆధునీకరణ

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా పరిధిలో 25 ఏళ్ల ముందు నిర్మించిన సబ్‌స్టేషన్లను ఆధునీకరించనున్నట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ కృష్ణారెడ్డి తెలిపారు. అందులో ఎర్తింగ్ పనులు చేసి వ్యవసాయ, గృహసర్వీసులకు వేరువేరు ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేయడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. జిల్లాలో మొత్తం 400 సబ్‌స్టేషన్లు ఉండగా 2 లక్షల ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి 16 లక్షల పైగా సర్వీసులకు విద్యుత్ అందిస్తున్నట్లు వివరించారు. సబ్‌స్టేషన్ల ఆధునీకరణతో పరిశ్రమలకు మెరుగైన విద్యుత్ ఇవ్వచ్చని వివరించారు.

క్షేత్రస్థాయిలో వైద్య సేవలు విస్తృతం

సాక్షి, చిత్తూరు: క్షేత్ర స్థాయిలో ప్రజలకు వైద్యసేవలు మరింత విస్తృతంగా అందించాలని కలెక్టర్ ఎస్.షణ్మోహన్ అన్నారు. జిల్లా సచివాలయ సమావేశ మందిరంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు వైద్యరంగంలో పలు సంస్కరణలు తీసుకొచ్చిందని వివరించారు. ఈ దిశగా మెడికల్ ఆఫీసర్లు పనిచేయాలని పిలుపునిచ్చారు. గర్భిణుల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు రోజువారీగా రోగుల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొంటూ, వారు తీసుకోవలసిన ఆహార నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించినపుడు వీరికి అవసరమైన వైద్య సేవలు వైద్యులు అందించాలన్నారు. హైరిస్క్ గర్భిణులు, తీవ్ర రక్తహీనత కలిగిన గర్భిణులపై ఆరోగ్యశాఖ సిబ్బంది ఎక్కువ శ్రద్ధ పెట్టి వారికి సుఖ ప్రసవం జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 19వ తేదీ శుక్రవారం ప్రతి మండల కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీలకు అవసరమైన శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ వై మేఘ స్వరూప్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రకాశం, డీసీహెచ్ఎస్ నాయక్, డీఐఓ రవిరాజు, డీపీఎంఓ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీఎస్ సుదర్శన్, ఎస్ఓ రమేష్ రెడ్డి, డీపీహెచ్ఎన్ రేణుక ప్రభ, ఎపిడిమాలజిస్ట్ శ్రీవాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



వైద్యశాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ షణ్మోహన్

గరుడ వాహనా గోవిందా!



పల్లకి వాహనంపై విహరిస్తున్న వేణుగోపాలుడు



గరుడ వాహనంపై ఊరేగుతున్న స్వామివారు



కోలాటం వేస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా భజన బృందం

కార్వేటినగరం: మండలకేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు బుధవారం రాత్రి గరుడ వాహనంపై విహరిస్తూ స్వామివారు భక్తులను అనుగ్రహించారు. అశేష భక్తుల గోవింద నామస్మరణం, మేళతాళాలు, మంగళవాయిద్యాలు, కోలాటాలు, భక్త బృందాల నృత్య ప్రదర్శనల నడుమ ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం మోహినీ అవతారంలో పల్లకిలో దర్శనమిచ్చారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొల్పి, నిత్యకైంకర్యాలను నిర్వహించారు. ఉదయం 7.30 గంటల నుంచి 9.30 వరకు మోహినీ అవతారంలో పల్లకిలో నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. 10 నుంచి 11 గంటల వరకు రుక్మిణీ సత్యభామా సమేత శ్రీకృష్ణ స్వామి ఉత్సవమూర్తులకు వేద పండితులు వేద మంత్రోచ్ఛరణలతో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. రాత్రి టీటీడీ అధికారులు గరుడవాహన సేవకు పట్టు వస్త్రాలను సమర్పించారు. రాత్రి 8.30 గంటలకు విశేషాలంకృతుడైన వేణుగోపాలుడు గరుడ వాహనంపై కొలువుదీరి పురవీధుల్లో విహరించారు. గరుడ వాహన గోవిందా.. వేణుగోపాల గోవిందా అంటూ అశేష భక్తులు స్వామివారిని దర్శించి తన్మయత్వం చెందారు. ఇంటింటా భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో మోహన్, సూపరింటెండెంట్ రమేష్‌బాబు, ఆలయ అధికారి సురేష్‌కుమార్, కంకణ భట్టు గోపాలాచారి, వేదపండితులు నారాయణ దాశరి, కిరణ్‌భట్టాచార్యులు, సుందరవరదాచార్యులు టీటీడీ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వసంతోత్సవం

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు గురువారం స్వామివారికి వైభవంగా వసంతోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి సురేష్‌కుమార్ తెలిపారు. ఉదయం 7.30 నుంచి 9.30 వరకు స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగుతారని, మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల వరకు స్వామివారికి వసంతోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రికి స్వామివారు గజవాహనంపై గ్రామ వీధుల్లో విహరిస్తారని తెలిపారు.

ఉద్యోగులకు శుభవార్త

- బదిలీలకు సర్కారు గ్రీన్ సిగ్నల్
- ఈ నెల 31వరకు అవకాశం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం తీపి కబురందించింది. జిల్లాల పునర్విభజన అయ్యాక మొదటి ఉద్యోగుల బదిలీలు జరగనున్నాయి. ఈ మేరకు బదిలీల నిబంధనలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో నెంబర్ 71ని జారీ చేసింది. ఆ ఉత్తర్వులను కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం పంపింది. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల్లో 25 వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా పలు శాఖల ఉద్యోగులు అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు బదిలీ అయ్యారు. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 22 నుంచి 31వ తేదీ వరకు బదిలీల కసరత్తు నిర్వహించాలని సూచించారు. ఆ తర్వాత జూన్ 1 నుంచి బ్యాన్ ఉంటుందని స్పష్టం చేశారు. దీంతో కలెక్టరేట్ అధికారులు బదిలీ ఉత్తర్వులను అనుసరించి కసరత్తును వేగవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు.

ఐదేళ్లు దాటితే కదలాల్సిందే


జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రభుత్వ శాఖల్లో ఈ ఏడాది ఏప్రిల్ చివరి నాటికి ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు తప్పనిసరిగా బదిలీ అవ్వాల్సిందేనని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. రెండేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు రిక్వెస్ట్ ప్రాతిపదికన బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న ఉద్యోగులు దాదాపు 12 వేల వరకు ఉంటారని అధికారులు అంచనా వేశారు.

మంచి నిర్ణయం



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం మంచి నిర్ణయం. బదిలీల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులకు సర్కారు తీపికబురు అందించింది. ఉన్నతాధికారులు జీవో నిబంధనల మేరకు పకడ్బందీగా కసరత్తు చేసి బదిలీలు చేపట్టాలి. – రాఘవులు, జిల్లా అధ్యక్షులు, ఎన్జీవో సంఘం

ఉద్యోగులకు మేలు



బదిలీల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులకు మేలు కలిగింది. పలు శాఖల్లో ఉద్యోగులు దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ బదిలీ ఉత్తర్వుల వల్ల తమకు దగ్గరి ప్రాంతాలకు బదిలీ అయ్యేందుకు అవకాశం కలిగింది. నిబంధనలను అనుసరించి పకడ్బందీగా బదిలీలు చేపట్టాలి. – శివయ్య, జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

వలంటీర్లకు వందనం రేపు

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఈ నెల 19న వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఘనంగా ఏర్పాట్లు చేయాలని జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డిని ఆదేశించారు. వరుసగా మూడో ఏడాది వలంటీర్లకు సన్మాన కార్యక్రమం ప్రభుత్వం చేపడుతోందన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించే కార్యక్రమానికి డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్.కే. రోజా, జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు హాజరుకానున్నారని చెప్పారు. జిల్లాలో సేవామిత్రకు 8195, సేవారత్నకు 182, సేవావజ్రకు 31 మొత్తం 8408 మంది సత్కారాలకు ఎంపికయ్యారని వివరించారు.

వెంటనే కావలెను
సేల్స్ రెప్రజెంటేటివ్స్

సాక్షి దినపత్రికలో తిరుపతి యూనిట్ పరిధిలో చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గం హెడ్‌క్వార్టర్స్‌లో ఉండి సేల్స్ రెప్రజెంటేటివ్ గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన 20 నుంచి 35 సం॥ మధ్య వయస్సు గలవారు కావలెను. మీకు నెలకు రూ.16,000/- జీతం మరియు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్సులు ఇవ్వబడును.

ఆసక్తిగల అభ్యర్థులు బయోడేటా, విద్యార్హత సర్టిఫికేట్స్, జిరాక్స్ కాపీలు మరియు 2లేటెస్ట్ పాస్‌పోర్ట్ ఫొటోలతో సహా తేది. 19-05-2023 (శుక్రవారం) ఉదయం 10.00 గం॥ల నుండి మ॥ 2.00గం॥ల మధ్య ఈ క్రింది చిరునామాలో ఇంటర్వ్యూకు హాజరుకాగలరు. లేదా తమ బయోడేటాను aprh2@sakshi.com కు పంపగలరు.

చిరునామా

అసిస్టెంట్ జనరల్ మేనేజరు సర్క్యులేషన్

సెల్: 9912440230

సాక్షి యూనిట్ కార్యాలయం

కడప - చెన్నై హైవే

రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా

సాక్షి తెలుగు దినపత్రిక

సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక


విజేత జట్టును అభినందిస్తున్న పీడీ దేవానంద

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని పీవీకేఎన్ మైదానంలో బుధవారం సాఫ్ట్‌బాల్ జిల్లా స్థాయి జట్ల ఎంపికలు నిర్వహించినట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి రమేష్, పీడీ దేవానంద తెలిపారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థుల్లో బాలురు, బాలికల జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన వారు ఈ నెల 26, 27 తేదీల్లో అన్నమయ్య జిల్లా సుండుపల్లిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. జిల్లా స్థాయి బాలికల జట్టులో గెలుపొందిన రూప, వర్షిణి, మధుమిత, దయనేశ్వరి, తేజని, మునిలక్ష్మి, జనని, మైథిలి, పల్లవి, కవిత, చందనను, బాలుర జట్టులో వంశీ, చైతన్య, శివ, ఉదయ్, రోహిత్, దానయ్య, పునికుమార్, దిలీప్, వినయ్, షణ్ముగం, జ్యోతి, యోనాక్, విజయ్, ధనుష్ అభినందించారు.

సహాయ కమీషనర్ (రాష్ట్రపన్నులు) వారి కార్యాలయం, చిత్తూరు-II సర్కిల్

బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా గంగవరం మండలం, జీడిమాకులపల్లి, పలమనేరు, చిత్తూరు జిల్లా పరిధిలోని M/s. హిమాన్షి ఇస్పాత్ ప్రై.లి., TIN 37355761821 అను వారు CST చట్టం క్రింద రూ.4,53,62,907/- బకాయి పడ్డారు. సదరు బకాయి రాబట్టుటకు Sy No. 98/7A, 260/2, 261/2, 260/1B, (Including Building) Extent: 6.47 Acres గల ఆస్తిని APRR ACT 1864 చట్టం క్రింద వేలం వేయబడును. **వేలం తేది: 24.05.2023 బుధవారం ఉ॥ 11:15 ని॥లకు, వేలం జరుగు ప్రదేశము: M/s. Himaanshi Ispat Pvt Ltd.,** ప్రాంగణం. వేలములో పాల్గొనదలచినవారు EMD క్రింద రూ.2,50,000/-DD ని CTO-II, Chittoor పేరు మీద దాఖలు పరచవలెను. సంప్రదించవలసిన Ph.Nos. 99499 92665, 98668 53716

సం/- DCTO-I, Chittoor-II Circle





గెలుపొందిన వారికి అవార్డులు అందిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి , సరదాగా బ్యాటింగ్ చేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పరుగుల ప్రవాహం

- హోరాహోరీగా చంద్రగిరి ఐపీఎల్
- భారీ షాట్‌లతో అలరించిన గ్రామీణ క్రీడాకారులు
- మైదానాలను సందర్శించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి
- మ్యాచ్‌ల నిర్వహణపై ఎమ్మెల్యే చెవిరెడ్డికి ప్రశంస
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ''తుమ్మలగుంట క్రీడా కాంప్లెక్స్ మరో ప్రపంచంలా ఉంది. ఎటు చూసినా క్రీడాకారులే కనిపిస్తున్నారు. ఒక్క మైదానం సిద్ధం చేయాలంటేనే కష్టం. అలాంటిది ఒకేచోట 16 పిచ్‌లను తీర్చిదిద్దడమే కాకుండా, రోజూ 60 మ్యాచ్‌లు నిర్వహించాలంటే మానవ మాత్రులకు సాధ్యం కాదు. ఇది ఒక్క చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి మాత్రమే సాధ్యం'' అంటూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కొనియాడారు. బుధవారం క్రికెట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్యాట్ పట్టి కాసేపు సరదాగా క్రికెట్ ఆడారు. టోర్నీలో పాల్గొనే జట్లకు క్రికెట్ కిట్‌లను బహూకరించారు. మ్యాచ్‌ల్లో విజేతలకు అవార్డులు, ప్రశంసాపత్రాలను అందించారు. అనంతరం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో కలిసి టాప్‌లెస్ జీపులో 16 క్రీడా మైదానాలను సందర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ప్రోత్సహించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రత్యేకతని ప్రశంసించారు. గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని తెలిపారు.

అంగవైకల్యాన్ని జయించి.. అజేయంగా నిలిచి

ఎర్రావారిపాళెం మండలం కోటకాడపల్లె పంచాయతీకి చెందిన రెడ్డితేజ పుట్టుకతో మూగ, చెవిటితనంతో ఇబ్బంది పడుతున్నాడు. అయితే క్రికెట్ మీద మక్కువతో శిక్షణ పొందాడు. వైఎస్సార్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్‌లో తన ఊరు జట్టుతో కలసి ఆడేందుకు అవకాశం వచ్చింది. బ్యాటింగ్‌లో కేవలం 19 బంతుల్లోనే 36 పరుగులు చేశాడు. అంతే కాదు తన బౌలింగ్ తో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కు చుక్కలు చూపిస్తూ నాలుగు వికెట్లు తీసి ఆల్‌రౌండ్ నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. బెస్ట్ బ్యాట్స్ మన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఆల్‌రౌండర్ అవార్డులను కైవసం చేసుకున్నాడు.

పరుగుల వర్షం కురిపించిన భజరంగీ జట్టు

మంగళం పంచాయతీ నుంచి బరిలోకి దిగిన భజరంగీ జట్టు అత్యధికంగా 10 ఓవర్లకు 186 పరుగులు చేసి విజేతగా నిలిచింది. మంగళం క్వార్టర్స్‌కు చెందిన లోకేష్ 22 సిక్స్‌లు కొట్టి జట్టు స్కోరును డబుల్ సెంచరీ దిశగా పరుగులు పెట్టించాడు. చిచ్చర పిడుగులా రెచ్చిపోయిన లోకేష్ ఆటతీరును తిలకించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బెస్ట్ బ్యాట్స్‌మన్ బహుమతి అందించారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి క్రీడాకారులకు కిట్‌లు పంపిణీ చేశారు.



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.62,350
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,665

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.73,000
రిటైల్ వెండి గ్రాము	రూ.76

అప్పలాయగుంటలో 31 నుంచి బ్రహ్మోత్సవాలు

వడమాలపేట : మండల పరిధిలోని అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 31 నుంచి జూన్ 8 వరకు నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మే 23వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 30వ తేదీ సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. 31వ తేదీ ధ్వజారోహణం, పెద్దశేష వాహనం, జూన్1న చిన్న శేషవాహనం, హంస వాహనం, 2న సింహ వాహనం, ముత్యపందిరి వాహనం, 3న కల్పవృక్ష వాహనం, కల్యాణోత్సవం, సర్వభూపాల వాహనం, 4న మోహినీ అవతారం, గరుడ వాహనం, 5న హనుమంతు వాహనం, గజవాహనం, 6న సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం, 7న రథోత్సవం, అశ్వవాహనం, 8న చక్రస్నానం, ధ్వజావరోహణం వాహన సేవలు జరుగుతాయి. ఉదయం 8 గంటల నుంచి 9 వరకు, రాత్రి 7 గంటల నుంచి 8 వరకు, మాడ వీధుల్లో ఊరేగిస్తారు. జూన్ 3వ తేదీ సాయంత్రం 4.30 గంటల నుంచి 7 గంటల వరకు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. కల్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు రూ.500 చెల్లించాలని వారికి ఒక ఉత్తరీయం, ఒక రవిక, లడ్డు, ఒక అప్పం బహుమానంగా అందజేస్తారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి రోజు ఆధ్యాత్మిక, భక్తి, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు కోలాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి


జేవీకే కిట్లను పరిశీలిస్తున్న ఎస్ఎస్ఏ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి

కార్వేటినగరం: ప్రభుత్వ బడుల బలోపేతం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్షణ అసిస్టెంట్ జిల్లా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వెంకటరమణరెడ్డి అన్నారు. జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్)లో బుధవారం జగనన్న విద్యాకానుక కిట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్లు అందించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జేవీకే కిట్లలో నాణ్యత లోపం లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి ఎం.విజయకుమార్, ఎస్ఎస్ఏ ఏఈ నాగభూషణం, సీఆర్పీ మీన, గణేష్ తదితరులు ఉన్నారు.

పార్టీ వేరైనా అభివృద్ధే ముఖ్యం


ఎమ్మెల్యే వెంకటేగౌడను కలిసిన కోలార్ ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్

వి.కోట: పార్టీలు, రాష్ట్రాలు వేరైనా ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని అనుసరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో ఉన్నామని కోలార్ ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్ అన్నారు. కోలార్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తూరు మంజునాథ్ బుధవారం పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడను తోటకనుమలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆయన్ను సత్కరించారు. ఎమ్మెల్యే మంజునాథ్ మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో తమకు ఆప్తులు, బంధువులు ఉన్నారని, తమ గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, కోలార్ ఎమ్మెల్సీ అనిల్ కుమార్, నందినీ ప్రకాష్, నాగనాల, సోమన్న, కేఆర్ఎస్ సుధాకర్, సుధీర్ ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA,Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION

■B.A,B.Com,B.Sc,M.A,MJMC,M.Com,M.Sc &పై ఏదైనా కోర్స్ చేస్తూ ఆసక్తికల్గిన పనిశిక్షణా కాలంలో నెలకురూ.8,000-20,000అర్హత కల్గినవారు పొందే అవకాశం కలదు. 8297888369, 9032030124.

ONE SITTING

■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com,B.Sc, BBA, B.Tech,M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL

■B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

PLOTS FOR SALE

■గూడూరు చిల్లకూరు బైపాస్ దగ్గరలో 18 అంకణాల ప్లాట్ కేవలం 6,00,000 మాత్రమే. ముందు ఇళ్లు కట్టుకునే వారికి 200 సిమెంటు బస్తాలు ఉచితం. 86399 75344, 76619 42666.

■తిరుపతి అన్నమయ్య సర్కిల్ నుండి నేరుగా రామచంద్రాపురం వెళ్లే బైపాస్ దాటగానే CPR విల్లాస్, ఢిల్లీ పబ్లిక్‌స్కూల్, అకార్డ్ స్కూల్, ఎమరాల్డ్స్ కాలేజీ, శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ, Veritaas సైనిక్ స్కూల్ గల C.రామాపురం వద్ద 100Feets రోడ్డుకు ఆనుకొని అత్యాధునికంగా కన్ స్ట్రక్షన్ జరుగుతున్న Houses ప్రక్కనే నూతన Tuda అప్రూవల్ వచ్చిన లేఅవుట్ నందు ప్లాట్లు అమ్మబడును. ✆ 9642000499.

Services

■అతి సులభంగా రుణాలు పొందండి. వ్యాపారం ప్రాపర్టీ మార్క్ షీట్ వ్యక్తిగత LIC వ్యవసాయ భూమిపై తక్కువ దస్తావేజులతో పొందండి. 9505973750, 8096532189.

■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 8886 177 699

HEALTH CARE

ఉచిత OP చూడ బడును

■పల్లా హాస్పిటల్ 7 రోడ్ సర్కిల్ నందు సైనస్ విభాగంలో ఉచిత సంతానోత్పత్తి OPవిభాగం 14-05-2023 to 20-05-2023 సంతానోత్పత్తి OP ఉచితంగా చూస్తారు 20% డిస్కౌంట్‌తో అన్ని స్కాన్స్ ఇన్వెస్టిగేషన్స్ సర్జరీస్ చేస్తారు. 8849040153.

Wanted

■ Wanted Office Women-2, Tele Callers-6, Marketing Officer-6, Customer Service Executives-3, Salary: Rs.10,000 to 15,000 + Incentives, ✆ 9000637999

■ Wanted Lecturer for all subjects Sri Krishna Chaitanya Voc. Jr.College, Chittoor & Sri Visweswara Jr.College and Degree College, Kothapallemitta, S.R. Puram (M), 9440345552, 8374771110.

■ ఇంటర్ జాబ్స్ Y.M.C.కంపెనీలో జాబ్ చేయుటకు ఇంటర్ చదివిన అభ్యర్థులు కావలెను. ఫ్రీ ట్రైనింగ్, ట్రైనింగ్‌లో 10 to 12K, తర్వాత 25K సంపాదన, ఫ్రీ రూం, ✆ 9032186841.

■ Wanted Teachers to teach all subjects from Nursery to V Grade and PET, Akshardham E.M.School, Chandragiri, ✆ 8333835838.

■ ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో Team Leadersగా తిరుపతిలో పని చేయుటకు Male/Female కావలెను. Qual: Degree/MBA ✆ 9440351657

■ Junior Lecturers, English, Sanskrit, Chemistry, Maths, Commerce, Botony, Civics, Walk-in (or) Send Resume to Whatsapp Nos: 9573810525, 9121122874.

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుకింగ్ కొరకు 8341371684

■ప్రముఖ బ్యాంకు నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి. 90009 51958.

■ Crazy Automobiles నందు పనిచేయుటకు స్పెయిర్స్ ఇన్‌ఛార్జ్, Sale's ఎగ్జిక్యూటివ్స్ వెంటనే కావలెను. ✆ 9966129199, 8790917417

■VIP's ఇంట్లో పేషెంట్‌ను చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th-డిగ్రీ, 10-30వేల జీతం. భోం+రూం ఫ్రీ. Hyd. 7993583999

■ ప్రముఖ Bank అనుబంధ Insurance Co. Ltd నందు పనిచేయుటకు Managers కావలెను, Qul: Any Degree, Sal: 30,000-40,000. Age: 25-40, ✆ 9505850438.

■ వైభవ్ గ్రాండ్ రెస్టారెంట్, రేణిగుంట చెక్ పోస్ట్ దగ్గర అనుభవం గల కిచెన్ సూపర్ వైజర్స్, కెప్టెన్స్, మేనేజర్, క్యాషియర్, స్టీవార్ట్ కావలెను. 9440109401, 9177480436.

■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (BHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రాడక్ట్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు(60000/-) సంప్ర॥ 8981273113, 8179714596

■ Smiles Pharmacyలో పనిచేయుటకు Pharmacist కావలెను. Q: Any Degree, Exp: Min 3 to 5 yrs, బైరాగి పట్టెడ, శేషాయనగుంట, తిరుపతి. ✆ 9701588305, 9440945596

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిటింగ్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 9346032628

■WANTED 2 WHEELER Cllection Executives in Tirupati Urban and Tirupathi Rural. For Further Details Contact : 70139 31923, 63004 90073.

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K-18K విజయవాడ. ఫోన్: 9640528899, 9640648899

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
Contact
9705444178
951602970

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించవలెను ... ఈ విషయాన్ని గమనించగలరు.

ఆ రెండు మండలాలు రెడ్‌జోన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతోంది. వేడికి ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ నెల 17 న ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ విడుదల చేసిన నివేదిక మేరకు చిత్తూరు జిల్లాలో రెండు మండలాలను ఎక్స్‌ట్రీమ్ రెడ్ జోన్ (తీవ్రప్రమాదం) గా ప్రకటించారు. జిల్లాలోని యాదమరి మండలంలో 58.2, సోమల మండలంలో 64.3 ఉష్ణోగ్రత గురువారం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు వడ దెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా యంత్రాంగం హెచ్చరిస్తోంది. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వడదెబ్బపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు.

ఏఎస్‌వో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో ఖాళీగా ఉన్న రెండు ఏఎస్‌వో (అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ ఏపీసీ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని సర్కారు బడుల్లో పనిచేస్తూ డిగ్రీ, పీజీలో మ్యాథ్స్ సబ్జెక్టు చదివి కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న వారు జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ఆ దరఖాస్తులను పరిశీలించి కలెక్టర్ అనుమతితో ఆ టీచర్లను డిప్యూటేషన్ విధానంలో ఏఎస్‌వో పోస్టులకు నియమించనున్నట్లు ఆయన తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరి దుర్మరణం


మృతిచెందిన రెడ్డిశేఖర్ , నరేష్

రొంపిచెర్ల: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన పెద్దగొట్టిగల్లు పంచాయతీలోని బుధవారం రాత్రి జరిగింది. మృతి చెందిన వారు ఇద్దరూ అన్నమయ్య జిల్లాకు చెందిన వారు. కలకడ మండలం గాలివేటువారిపల్లెకు చెందిన కె.రెడ్డి శేఖర్(33) తిరుపతి నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. అదే సమయంలో కలికిరి మండలానికి చెందిన నరేష్(43) పీలేరు నుంచి వస్తున్నాడు. రాత్రి 10 గంటల సమయంలో ఇద్దరూ బోనంవారిపల్లె బస్సు షెల్టర్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నారు. ప్రమాదంలో ఇద్దరూ మృతి చెందారు.రొంపిచెర్ల ఎస్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మామిడి తోటపై ఏనుగుల దాడి

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు సమీపంలోని సైదుల్లా గుట్ట వద్ద బుధవారం మామిడి తోటలో ఏనుగులు దాడి చేశాయి. మంగళవారం పాతపేటలో వరి, చెరకు, కొబ్బరి పంటలను నాశనం చేశాయి. వారం రోజుల వ్యవధిలో ఇప్పటివరకు మూడు సార్లు ఏనుగులు పంట పొలాలను ధ్వంసం చేశాయి.

పకడ్బందీగా నియామక ప్రక్రియ

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో టీచర్ల నియామకానికి జిల్లా విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా ప్రక్రియ చేపడుతున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల జారీ చేసిన నిబంధనలను అనుసరించి కసరత్తు నిర్వహిస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తూ హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో పనిచేసేందుకు అర్హత, ఆసక్తి ఉన్న వారిని నియమించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

కండీషన్ లేని బండి బడికి అక్కర్లేదు


బస్సును తనిఖీ చేస్తున్న డీటీసీ నిరంజన్ రెడ్డి, ఎంవీఐ

చిత్తూరు రూరల్: కండీషన్ లేని బండి బడికి అవసరం లేదని, నిబంధనలు ఉల్లంఘించి రోడ్డెక్కితే వేటు తప్పదని డీటీసీ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. చిత్తూరు డీటీసీ కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రైవేట్ బస్సుల ఫిట్ నెస్ పరీక్షను ప్రారంభించారు. డీటీసీతోపాటు ఎంవీఐ రాజేశ్వర రావు, వాసుదేవ రెడ్డి బస్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధానంగా బస్సు కండీషన్ తనిఖీ చేశారు. బండి పత్రాలు, సీట్ల పరిమితి, డ్రైవర్ పనితీరు, లైసెన్స్, ఇతరత్రా వాటిపై ఆరా తీశారు. అనంతరం డీటీసీ మాట్లాడుతూ పిల్లలు బడికి వెళ్లడం ఎంత ముఖ్యమో, తిరిగి ఇంటికి రావడం అంతే ముఖ్యమన్నారు. ఇందుకు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు భరోసా ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పిల్లల బంగారు భవిష్యత్ దష్ట్యా రూ.లక్షలు ఖర్చు పెట్టి తల్లిదండ్రులు చదివిస్తున్నందున, స్కూల్ యాజమాన్యాలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. కాలం చెల్లిన, సామర్థ్యం లేని బస్సులు, వాహనాల్లో పిల్లలను పాఠశాలలకు చేరవేస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ప్రతి పాఠశాల యాజమాన్యం రోడ్డు భద్రత, రవాణా శాఖ నియమ నిబధనలను తప్పక పాటించాలని, లేని పక్షంలో కేసులు తప్పవని సూచించారు.

కౌండిన్యలో గజ గణన ఆరంభం


కౌండిన్యలోని నీటి కొలను వద్ద ఏనుగు

పలమనేరు : చిత్తూరు జిల్లాలోని కౌండిన్య అభయారణ్యంలో ఏనుగుల లెక్కింపు ప్రక్రియ ఆరంభమైంది. పలమనేరు, కుప్పం రేంజిల పరిధిలో తొలిరోజు బుధవారం సంబంధిత బీట్లలోని 15 కిలోమీటర్లలో ఏనుగుల జాడను తెలుసుకునే సర్వే ప్రారంభించారు. పలమనేరు ఎఫ్ఆర్వో నయీమ్ అలీ, ఎఫ్ఎస్వో, ఎఫ్‌బీవో కలసి కాలువపల్లి బీట్‌లో తొలిరోజు ఎలిఫెంట్ సర్వే నిర్వహించారు. ఎఫ్ఆర్వో మాట్లాడుతూ పదేళ్లకోసారి దేశవ్యాప్తంగా ఏనుగుల గణన జరుగుతుందన్నారు. తొలిరోజు ఏనుగులను జీపీఆర్ ద్వారా గుర్తింపు, ఏనుగుల లైవ్ వీడియో రికార్డింగ్ చేసినట్లు వివరించారు. ఆ మేరకు అడవిలోని ఓ చెరువులో ఏనుగు దాహం తీర్చుకుంటుండగా వీడియో తీసినట్లు తెలిపారు. నేడు నిర్ధారించిన రెండు కిలోమీటర్ల పరిధిలో ఏనుగుల పేడ, పాదముద్రల ఆధారంగా గణన సాగుతుందన్నారు. రేపు నీటి కుంటల వద్ద దాహం తీర్చుకోవడానికి వచ్చే ఏనుగుల లెక్కింపుతో ఈ కార్యక్రమం పూర్తవుతుందని పేర్కొన్నారు. ఇందులో ఎలిఫెంట్ ట్రాకర్స్ పాల్గొన్నారు.

పేద రైతులకు కాణిపాకం గోశాల కోడె గిత్తల పంపిణీ

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీవరసిద్ధి వినాయక స్వామి గోశాల నుంచి పేద రైతులకు ఉచితంగా కోడె గిత్తలను ఆలయ అధికారులు పంపిణీ చేశారు. బుధవారం ఉదయం పలువురు రైతులకు స్వామివారి గోశాలలో ఎనిమిది జతల కోడె దూడలు, గిత్తలను అందించారు. ఈ కోడె గిత్తలను వ్యవసాయానికి మాత్రమే ఉపయోగించాలని, విక్రయించరాదని రైతుల నుంచి రాతపూర్వకంగా పత్రం తీసుకున్నారు. ఆలయ ఏఈవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ కోడె దూడల కోసం పలువురు పేద రైతులు అర్జీలు సమర్పించారని తెలిపారు. వారిలో అర్హులకు వీటిని అందించినట్లు వివరించారు.

మామిడి రైతులకు అండగా ఉంటాం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో మామిడి రైతులకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. ఆయన బుధవారం కలెక్టరేట్‌లోని పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పండే మామిడి టేబుల్ వెరైటీలకు అవసరమైన మార్కెటింగ్ సౌకర్యానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో తోతాపూరి, బంగినపల్లి, ఇమామ్ పసంద్, లాల్ బహార్, మల్లిక, కాలేపాడు, కేసర్, చెరకు రసం తదితర వెరైటీలు పండించే రైతులకు అవసరమైన మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ రకాలకు మన దేశంలోనే కాకుండా, విదేశాలలో కూడా మంచి గిరాకీ ఉన్నట్టు తెలిపారు. హార్టికల్చర్ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సబ్సిడీలతో కూడిన పథకాలపై జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు గోవర్ధన్ బాబి, కుమార్ రెడ్డి, రైతులు, ఎగుమతి దారులు పాల్గొన్నారు.

తక్కువ బరువున్న పిల్లలపై శ్రద్ధ

ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా శ్రద్ధ చూపి, అందుకనుగుణంగా సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. జిల్లా సచివాలయంలోని బుధవారం సమావేశపు మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం నిమిత్తం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు వారి తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంచాలని తెలిపారు. సీడీపీవోలు, సూపర్‌వైజర్లు వారికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు పిల్లల ఇంటిని సందర్శించి తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు తెలియజేయాలన్నారు. ప్రతి బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రం పాటు ఆధార్ కార్డు పొందేలా అందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి బిడ్డకు ఆధార్ కార్డు ఉండడం ద్వారా ప్రభుత్వ పథకాలు పొందవచ్చని సీడీపీవోలు పని చేయాలన్నారు. ఈ అంశానికి సంబంధించి ఏర్పాటు చేసిన సంబంధిత పోర్టల్‌పై సీడీపీఓలు, సూపర్వైజర్లు, అవగాహన పెంపొందించుకోవాలని, ఈ విషయంలో ఐసీడీఎస్ పీడీ వారికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, ఐసీడీఎస్ పీడీ నాగ శైలజ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీడీపీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.